



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట
శుక్రవారం 27 జూన్ 2025


# యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దు

## : పి. ప్రావీణ్య జిల్లా కలెక్టర్

## మత్తు పదార్థాలు నిరోధక ర్యాలీ ని ప్రారంభించిన కలెక్టర్, ఎస్పీ






మిగతా 4లో

# "రేవంత్ తర్వాత నేనే సీఎం!"

## : జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు



మిగతా 5లో

# అత్యంత నిరుపేదలను దృష్టిలో పెట్టుకుని ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది



- ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్
- దేవులపల్లి గ్రామ పరిసరాలను పరిశీలించి పరిసరాల పరిశుభ్రత ప్రజా ఆరోగ్య రక్షణ పై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం
- కౌడిపల్లి మండలంలో కలెక్టర్ సుడిగాలి పర్యటనలో అధికారులకు దిశా నిర్దేశం : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మిగతా 8లో

# కౌడిపల్లి మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, నిర్మాణంలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

- కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో మిగిలి ఉన్న మైనర్ వర్క్స్ త్వరగా పూర్తి చేసి ఉపయోగంలోకి తీసుకురావాలి

: మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మిగతా 4లో

## అర్ధ రాత్రుల్లో

# అక్రమ మట్టి తవ్వకాలు

- అధికార పార్టీ నాయకుల అండదండలు ?
- నిబంధనలు పేదవాళ్ళకేనా పెద్దవాళ్లకు వర్తించవా.
- కోట్ల రూపాయల ప్రభుత్వ ఆదాయాన్ని గండి



మిగతా 5లో

# మీసేవ కేంద్రాల్లో రెవెన్యూ అధికారుల తనిఖీలు

- రెండు ఆధార్ కేంద్రాలు సీజ్ చేసిన తాసిల్దార్ దేవదాస్
- నేటి దినపత్రిక సూర్య కథనానికి స్పందన




మిగతా 5లో

## అంతర్జాతీయ మాదక ద్రవ్య వ్యతిరేక దినోత్సవం - యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి ఎస్సై మహమ్మద్ గౌస్




కొల్చారం మేజర్ న్యూస్ ...... మెదక్ జిల్లా కొల్చారం మండలం కేంద్రంలో కాలేజ్ స్కూల్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి మత్తు పదార్థాల పట్ల అవగాహన కల్పించిన ఎస్సై యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దు కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్ అన్నారు. కొల్చారం లోని గవర్నమెంట్ జూనియర్ కాలేజీ విద్యార్థులు పాఠశాల విద్యార్థులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మాదక ద్రవ్యాల వినియోగం వల్ల, వాటి దుష్ప్రభావాలు పట్ల అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల వినియోగం యువత ఎదుగుదలకు ప్రమాదకరం అని తెలిపారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి, ఎవరైనా విక్రయించిన, రవాణా చేసిన సమాచారం తెలియజేయాలని తెలిపారు. మాదకద్రవ్యాలు వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. క్రమశిక్షణతో బాగా చదివి బంగారు భవిష్యత్తుకు బాట వేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. యువకులు మత్తు పదార్థాల బారిన పడకుండా తమ ఆరోగ్యాలు కాపాడుకోవాలని, మత్తు పదార్థాలు సేవించడం చట్టరీత్యా నేరం జూన్ 26 అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవంలో భాగంగా కొల్చారంమండలంలోని గురువారం మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన సదస్సు నిర్వహించారు. మాదకద్రవ్యాలకు యువత బానిస అయితే జరిగే నష్టాలు, దాని వల్ల దేశానికి జరిగే నష్టం గురించి వివరించారు విద్యార్థులు మత్తుకు దూరంగా ఉండాలని అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో కొల్చారం ఎస్సై



మహమ్మద్ గౌస్ ఏఎస్ఐ లక్ష్మీరెడ్డి పోలీస్ స్టేషన్ సిబ్బంది కాలేజ్ ప్రిన్సిపల్ లెక్చరర్స్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కమీషనర్ ని కలిసిన కార్పొరేటర్ పుష్ప నగేష్



రామచంద్రపురం మేజర్ న్యూస్ : ఈరోజు పటాన్చెరు లో ఉన్న సర్కిల్ కార్యాలయంలో జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు,రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ డిప్యూటీ కమీషనర్ సురేష్ మర్యాదపూర్వకంగా కలిసి రామచంద్రపురం డివిజన్ లో ఉన్న స్ట్రీట్ లైట్స్ సమస్యల గురించి చర్చించి,రామచంద్రపురం డివిజన్ లో సుమారు 700 కొత్త లైట్స్,700 మెయింటెనెన్స్ లైట్స్ కావాలని వినతిపత్రంలో ఇవ్వడం జరిగింది.

## కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో 2 అసిస్టెంట్ కుక్స్ పోస్టుల ఖాళీలు,

### మరియు నైట్ వాచ్ ఉమెన్ పోస్ట్ ఖాళీలు

మేజర్ న్యూస్ : కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో రెండు అసిస్టెంట్ కుక్స్ పోస్టులు, నైట్ వాచ్ ఉమెన్ ఖాళీ ఉన్నదని జూన్ 26 తేదీన మండల విద్యాధికారి ఉదయబాస్కర్ రెడ్డి కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ అరుణ తెలిపారు. ఇద్దరు అసిస్టెంట్ కుక్స్ పోస్టులు, నైట్ వాచ్ ఉమెన్ కు దరఖాస్తు చేసుకోవలసిన వారు తునికి బొల్లారం కేజీబీవీ పాఠశాలలో ఉదయం 9. 00 నుండి సాయంత్రం 4:00 గంటల వరకు దరఖాస్తులు చేసుకోవాలని ,విద్యా అర్హత పదవ తరగతి పాసై ఉండాలని వారు తెలిపారు.దరఖాస్తులకు ఆఖరి తేదీ జూలై 2 తారీఖు వరకు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.

## భారతి నగర్ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి




రామచంద్రపురం మేజర్ న్యూస్ : భారతి నగర్ డివిజన్ పరిధిలోని బాంబే కాలనీలో గల మోడల్ రైతు బజార్ లో పార్కింగ్ సదుపాయం మెరుగుపరిచే







లక్ష్యంతో సుమారు రూ.12 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రిల్స్ పనులకు కార్పొరేటర్ శ్రీమతి సింధు ఆదర్శ్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభం చేశారు.తర్వాత, కమ్యూనిటీ హాల్ లో సుమారు రూ.22 లక్షలతో నిర్మించనున్న ప్రహరీ గోడ పనులకు కూడా కార్పొరేటర్ శంకుస్థాపన చేశారు. ప్రాథమిక పాఠశాలలో స్కూలులో శ్రీ సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో మరియు ఐటీసీ పేపర్ బోర్డ్స్ & స్పెషాలిటీ పేపర్స్ డివిజన్ సహకారంతో విద్యార్థుల కోసం ఉచిత నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కూడా కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి పాల్గొని, చిన్నారులకు నోట్ పుస్తకాలను అందజేశారు.

అలాగే అక్కడే ఉన్న బస్తీ దవాఖానను కార్పొరేటర్ సందర్శించి, అక్కడి రోగుల వివరాల పట్టికను పరిశీలించి, అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలపై ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, “డివిజన్ అభివృద్ధి, ప్రజలకు మౌలిక వసతుల కల్పన, ఆరోగ్యం, విద్యకు ప్రోత్సాహం అందించడం మా ప్రాధాన్యత” అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో ఇంజనీరింగ్ ఏ.ఈ ఫైజాన్,బస్తీ దవాఖాన డాక్టర్ స్రవంతి,సత్య సాయి సేవా సమితి సభ్యులు సత్యవతి,ఇందిరా, ప్రవీణ్,బి.ఆర్.ఎస్ సర్కిల్ యూత్ ప్రెసిడెంట్ నరసింహ,మైనార్టీ సెక్రెటరీ గౌస్,బి.ఆర్.ఎస్ యూత్ నాయకులు జైపాల్,వెంకట్ రెడ్డి,నరేష్, జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు

### ప్రతి ఒక్కరు పాటుపడాలి.. అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి




పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరు పాటుపడాలని అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి అన్నారు.. గురువారం పెద్దశంకరపేటలో డ్రగ్స్ కు వ్యతిరేకంగా ఆయా పాఠశాలలు విద్యార్థులతో పోలీస్ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు.. అనంతరం గాంధీ చౌరస్తాలో సిఐ మాట్లాడుతూ ముఖ్యంగా యువత ముత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు.. డ్రగ్స్ వాడడం పట్ల కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు.. ఈ కార్యక్రమంలో పెద్ద శంకర్పేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి.. పోలీస్ సిబ్బంది.. ఉపాధ్యాయులు.. ఆయా పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ళ పొదల తొలగింపు



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని నందిగామ నుండి బచ్చురాజ్ పల్లి కి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి పోడువున ఉన్న ముళ్ల పోదలను గురువారం బిజెపి మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో తొలగించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందిగామ నుండి బచ్చురాజు పల్లి కి వెళ్లే వాహనదారులు ప్రయాణికులకు ఈ ముళ్ళ పొదలతో ఇబ్బందులు గురవుతున్నారని జెసిబి సహాయంతో ముళ్ళ పొదలను తొలగించామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆంజనేయులు, సత్యం,మహంకాళి నరేష్,గంగూలీ,రామచంద్రం, రాజు,నక్క లింగం, మహంకాళి లింగం, మహేష్, నాగరాజు, నక్క రాజు, దుర్గోల్ల లింగం, దాకోళ్ల మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా మజ్దూర్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలు మహేందర్ ప్రమాణ స్వీకారకార్యక్రమం




రామచంద్రపురం మేజర్ న్యూస్ : రామచంద్రపురం పట్టణంలోని వేదిక ఫంక్షన్ హాల్ లో ప్రమాజిక జరిగింది ఈ కార్యక్రమానికి బి జె ఎం సి జాతీయ చైర్మన్ బిశ్వప్రియ రాయి చౌదరి, జాతీయ అధ్యక్షులు ఆర్నాబ్ చాటర్జీ, జాతీయ కార్యదర్శి ప్రశాంత్, జాతీయ యువ అధ్యక్షులు దీపక్ శర్మ, రాష్ట్ర అధ్యక్షులు నాగార్జున, రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఖాలీఫాతుల్లా భాష, రాష్ట్ర ఉపాధ్యక్షులు సివిబి రెడ్డి, హైదరాబాద్ అధ్యక్షురాలు శ్రీదేవి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలు మహేందర్ మాట్లాడుతూ కార్మిక సమస్యలను పరిష్కరించడం మరియు కార్మికుల సంక్షేమాన్ని ప్రోత్సహించడంపై దృష్టి సారిస్తానని. BJMC అనేది బిజెపిలో ఒక ముఖ్యమైన సంస్థ, ఇది కార్మిక సంక్షేమం మరియు కార్మికుల హక్కులపై పోరాడుతుందని అన్నారు.రాష్ట్రంలో కార్మికుల హక్కులను ప్రోత్సహించడానికి మరియు కార్మిక సంబంధిత సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావును విమర్శించే నైతిక హక్కు

## : నర్సాపూర్ తాలూకా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి కి లేదు...

**- ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలి**

**: బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సార రామా గౌడ్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీల ధ్వజం**



కౌడిపల్లి మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో తనకంటూ పేరున్న మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ను విమర్శిస్తూ మాట్లాడే నైతిక హక్కు నర్సాపూర్ తాలూకా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డికి లేదని మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సారా రామ గౌడ్, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు ధ్వజమెత్తారు. గురువారం మండల పరిధిలోని ధర్మసాగర్ గేటు వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సార రామా గౌడ్, మాజీ సర్పంచ్ దివ్య మహిపాల్ రెడ్డి, శ్యాంసుందర్ లు మాట్లాడుతూ ఇటీవల నర్సాపూర్ మండలంలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి హరీష్ రావు గ్రామంలో నెలకొన్న సమస్యల పట్ల గ్రామస్తుల ఫిర్యాదు మేరకు సమస్యపై స్పందిస్తే కనీసం ఎందుగురించి హరీష్ రావు మాట్లాడాడు తెలవకుండా ఆవుల రాజిరెడ్డి హరీష్ రావును విమర్శించడం ఎంతవరకు సమంజసమన్నారు. కనీసం స్థాయిని మించి మాట్లాడుతున్న సోయి కూడా ఆవుల రాజిరెడ్డికి లేదని మండిపడ్డారు. హరీష్ రావును విమర్శించే స్థాయి ఆవుల రాజిరెడ్డికి లేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రత్యేక రాష్ట్ర సాధనలో తన వంతు పాత్ర పోషించి రాష్ట్రం వచ్చాక మంత్రిగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన మహా నాయకుడిని కనీసం ఇప్పటివరకు ఒక సర్పంచ్ పదవి నైనా చేపట్టని రాజిరెడ్డి మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. రాజిరెడ్డి స్థాయిని మించి మాట్లాడితే చూస్తూ ఊరుకోమని మండిపడ్డారు. ఎమ్మెల్యేగా ఓడిపోయిన అభ్యర్థి ఏ హొదాలో ప్రభుత్వం నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాల్లో పెత్తనం చెల్లాయిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక బంగారు తెలంగాణలో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాభివృద్ధి ల కోసం ట్రాక్టర్ ప్రతి పంచాయతీ మంజూరు చేయిస్తే నేడు కనీసం వాటిని డీజిల్ పోసి నడిపే స్తోమత ప్రభుత్వానికి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. అమలు కాని హామీలు గుప్పించి అడ్డదారిలో ప్రభుత్వం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని కేవలం ఫ్రీ బస్సు తప్ప ఏ ఒక్క పథకం పూర్తిస్థాయిలో అమలు కాలేదని దుయ్యబట్టారు. రైతు బీమా, 18 సంవత్సరాల అమ్మాయిలకు స్కూటీ కల్యాణ లక్ష్మికి తులం బంగారం,పెంచిన పింఛన్లు పూర్తిస్థాయిలో అమలు కానీ రైతు రుణమాఫీ అరకో రగా వేసే రైతు భరోసా ఇలా ఏ ఒక్క పథకాన్ని కూడా అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. సర్పంచుల బిల్లులు ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం కాలం ఎల్లదీస్తుందన్నారు. గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులకు ఇప్పుడు జరగడం లేదా అని గుర్తు చేశారు. సర్పంచులకు చివరి దశలో బిల్లులు మాత్రమే పెండింగ్లో ఉన్నాయన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడితే బాగుంటుందని లేకపోతే ఉద్యమాలు చేసిన బీ ఆర్ఎస్ పార్టీకి ఎలాంటి పోరాటాల కైనా సిద్ధమే అని గుర్తు చేశారు. వెంటనే ఆవుల రాజిరెడ్డి హరీష్ రావు ను అన్న మాటలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి అమర్ సింగ్,ఎంపీటీసీలు గుంజరి ప్రవీణ్ కుమార్, శివయ్య యాదవ్, క్యాదం జ్యోతి రాజు,మాజీ సర్పంచులు మహిపాల్ రెడ్డి,నాయి కోటి శ్యాంసుందర్రావు, కాంతారావు, సత్తయ్య సుధాకర్, తాటి నర్సింలు, మనోహర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పేదల పెన్నిధి కాంగ్రెస్ ప్రభుత్వం

## : చౌట్కూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నత్తి దశరథ్



పుల్కల్ మేజర్ న్యూస్ : చౌట్కూర్ మండల కేంద్రంలో దామోదర్ రాజనర్సింహ తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నత్తి దశరథ్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు అర్హత ఉన్న లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు అందుకున్న ప్రతి ఒక్క లబ్ధిదారుడు గృహాలను నిర్మించుకోవాలని దామోదర్ రాజనర్సింహ గారి ఆశయం అన్నారు, ప్రభుత్వ పథకం పేదలకు గొప్ప వరమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో చౌటకూరు మండల MPDO. శంకర్ , చౌటకూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి సందీప్, ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రామ గౌడ్ , మండల నాయకులు ఈశ్వర్ గౌడ్, కైసర్, ఆగమయ్య,కరుణాకర్ ,గోరే , కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయంలో ధ్రువపత్రాలకు బ్రేక్....

# విద్యార్థులకి అవస్థలు

సంగారెడ్డి మేజర్ న్యూస్ :జిల్లాలో విద్యార్థుల సమస్యలు ఏ మూలకైనా తాకుతున్నాయి. ముఖ్యంగా తహసీల్దార్ కార్యాలయంలో ధ్రువపత్రాల జారీ లో తలెత్తిన జాప్యం విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. గత వారం రోజులుగా సంగారెడ్డి తాసిల్దార్ కార్యాలయంలో వివిధ ధ్రువపత్రాల మంజూరుకు సంబంధించిన దరఖాస్తులు పెండింగ్‌లోనే ఉన్నాయి.

ఈ జాప్యం కారణంగా విద్యార్హత ధ్రువీకరణలు, కుల, ఆదాయ, రెసిడెన్షియల్ సర్టిఫికెట్లు వంటి ముఖ్యమైన డాక్యుమెంట్లు రాలేదు. దీంతో స్కాలర్‌షిప్‌లు, కాలేజీ అడ్మిషన్లకు విద్యార్థులు చేతులెత్తేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**కారణం – డిప్యూటీ తహసీల్దార్ లీవ్** అధికారుల వివరణ ప్రకారం, డిప్యూటీ తాసిల్దార్ సెలవులో ఉన్నందునే ఈ సమస్య తలెత్తిందని చెప్పారు. ఈ విషయ–ంపై తహసీల్దార్‌ను సంప్రదించగా, “ఆర్డీవో గారితో మాట్లాడుతున్నాం. త్వరలో ఇన్‌చార్జ్‌ను నియమిస్తాం,” అని సమాధానమిచ్చారు.

**విపరీత పరిస్థితుల్లో విద్యార్థుల నిరీక్షణ** వివిధ కాలేజీలకు డాక్యుమెంట్లు సమర్పించాల్సిన విద్యార్థులు మూడుసార్లు, నాలుగు సార్లు తిరుగుతున్నప్పటికీ కార్యాలయం ముందు నిరాశతోనే నిలవాల్సిన పరిస్థితి. సాంకేతిక విఫలాలు గానీ, సిబ్బంది లేకపోవడమే గానీ, నష్టపోతున్నది మాత్రం విద్యార్థుల సమయం, అవకాశాలు.

**పూర్తి స్థాయిలో సేవలు ఎప్పుడు?** ఇన్‌చార్జ్ నియామకంతో పరిస్థితి మారుతుందా? లేక విద్యార్థుల పట్ల నిర్లక్ష్యమే కొనసాగుతుందా? అనేది వేచి చూడాల్సిన సంగతే. అధికారుల వేగం పెంచకుంటే విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం పడే అవకాశముంది.

# మాదక దవ్వాల నియంత్రణకు విద్యార్థులతో అవగాహన ర్యాలీ





రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలో గురువారం పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో గంజాయి మత్తుపదార్థాల నివారణకు విద్యార్థులచే గ్రామంలో అవగాహన ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్ఐ రాజేష్ మాట్లాడుతూ గంజాయి మత్తు పదార్థాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలన్నారు.యువత మత్తుకు బానిసై వారి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ గంజాయి,డ్రగ్స్, కొకైన్,డైజోఫాం, లాంటి మత్తు పదార్థాలపై అవగాహన కల్పించాలన్నారు. మత్తు పదార్థాల నివారణకు తోడ్పడాలన్నారు.అనంతరం మత్తు పదార్థాల నివారణ పై గ్రామస్తులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జైపాల్ రెడ్డి, హై స్కూల్ ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు మహేందర్, ఐసిడిసి లక్ష్మి, ఉపాధ్యాయులు రమేష్,వెంకటస్వామి, శ్రీనివాస్ చారి,వందన,దేవయ్య,ప్రవీణ్, అంగన్వాడి టీచర్లు రేణుక, దుర్గేశ్వరి, మణెమ్మ, గ్రామస్తులు సిద్ధరామరెడ్డి, నాయిని వెంకటేశం, తిరుపతి గౌడ్,చీకోటి వెంకటేశం, బట్ట మహేష్, తిరుపతి, వినయ్ గౌడ్,నవీన్ గౌడ్, బాగులు గౌడ్,సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో సెక్రటరీ సడెన్ ఇన్స్పెక్షన్

**• సదుపాయాలపై గురుకుల సెక్రటరీ • సమీక్ష విద్యార్థులతో ముచ్చటించిన గురుకుల సెక్రటరీ**



పటాన్ చేరు మేజర్ న్యూస్ : పటాన్ చేరు మండల పరిధిలోని కంజర్ల గురుకుల పాఠశాలను గురువారం తనిఖీ చేసిన బిసి గురుకుల సెక్రటరీ బి.సైదులు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహాత్మ జ్యోతి బాపూలే గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల లోని డైనింగ్ హాల్ ,స్టోర్ రూమ్, డార్మెటరీ పరిసరాలను ఆయన తనిఖీ చేశారు. గురుకుల సదుపాయాలపై ప్రిన్సిపల్ ,బి.స్రవంతి– కి –తగు సూచనలు చెప్పడం జరిగింది.

బోధన విధానాలు విద్యార్థుల విద్య ప్రమాణాలపై సమీక్షించారు.

ఉపాధ్యాయుల హాజరు పట్టిక, తరగతులో తీసిన పాఠాల నాణ్యతను తనిఖీ చేశారు.హాస్టల్ల పరిశుభ్రత, తాగునీటి, మరియు ఆహార నాణ్యత మెనూ అమలుపై సమీక్షించారు.

ఈ కార్యక్రమంలో ఏటీవీ చంద్రకళ, డిప్యూటీ వార్డెన్ శ్రీధర్, అధ్యాపకులు ఉపాధ్యాయులు సిబ్బంది ఉన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన కొత్త కమిషనర్లు

**– గడ్డపోతారానికి వెంకటరామయ్య, బొల్లారానికి బి.కిషన్**

**– స్వాగతం పలికిన కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది**





జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలంలోని గడ్డపోతారం,బొల్లారం మున్సిపాలిటీల నూతన కమిషనర్లు గురువారం బాధ్యతలు స్వీకరించారు. గడ్డపోతారం మున్సిపల్ కమిషనర్ గా వెంకటరామయ్య, బొల్లారం మున్సిపల్ కమిషనర్ గా బి.కిషన్ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా కార్యాలయ ఉద్యోగులు సిబ్బంది నూతన కమిషనర్లకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. అందరి సహకారంతో మున్సిపాలిటీల అభివృద్ధికి కృషి చేస్తామని నూతన కమిషనర్లు పేర్కొన్నారు. అదేవిధంగా బదిలీపై వెళ్తున్న కమిషనర్లకు కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో మేనేజర్లు మల్లికార్జున్ స్వామి, ఆర్వోలు టి.నర్సింలు,పి. మధుసూదన్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్, ఏ ఏఈ కిష్టయ్య, వార్డు ఆఫీసర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు రామకృష్ణ గౌడ్, కార్యాలయ సిబ్బంది శ్రీకాంత్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# కౌడిపల్లి మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, నిర్మాణంలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

● కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో మిగిలి ఉన్న మైనర్ వర్క్స్ త్వరగా పూర్తి చేసి ఉపయోగంలోకి తీసుకురావాలి

: మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





కౌడిపల్లి మేజర్ న్యూస్: జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా గురువారం నాడు కౌడిపల్లి మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. పీహెచ్ సీలోని హాజరు పట్టికను తెప్పించుకుని పరిశీలించారు. ప్రతి రోజు ఇన్ పేషెంట్లు , అవుట్ పేషెంట్లు ఎంత మంది వస్తున్నారు. మందులు అందుబాటులో ఉన్నాయా తదితర వివరాలను అడిగి



తెలుసుకున్నారు. అనంతరం రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. నిరంతరం వైద్యసేవలు అందుతున్నాయని రోగులు చెప్పడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

అనంతరం అక్కడే నిర్మాణంలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ భవనాన్ని పరిశీలించి ఎలక్ట్రిసిటీ, టైల్స్, డోర్స్ విండోస్ మైనర్ వర్క్స్ త్వరగా పూర్తిచేసి ఉపయోగంలోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఎంపీడీవో, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య కోసం భూమి కేటాయించండి

## : కలెక్టర్ ను కలిసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్ చేరు మేజర్ న్యూస్ : పటాన్ చేరు నియోజకవర్గానికి నూతనంగా మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల భవనాల నిర్మాణం కోసం భూమి కేటాయించాలని గురువారం జిల్లా కలెక్టర్ ప్రవీణ్య తో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు కోసం ప్రభుత్వం ఇటీవల 200 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని, కలెక్టర్కు విన్నవించారు. పోచారం గ్రామ పరిధిలో గల సర్వేనెంబర్ 69 లో 20 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన కలెక్టర్ ప్రవీణ్య త్వరలోనే భూమి కేటాయింపులపై నిర్ణయం తీసుకుంటానని తెలిపారని, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.



# ఈ కేవైసీ చేయించుకోవాలి



రామాయంపేట మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబడిన ప్రధానమంత్రి కిసాన్ సమ్మన్ నిధి లో భాగంగా రామాయంపేట మండల వ్యాప్తంగా 31/1/2019 లోపు పట్టాదారు పాస్ పుస్తకం కలిగి ఉండి పిఎం కిసాన్ సమ్మన్ నిధికి సంబంధించిన నిధులు ఇప్పటివరకు 19 విడతలుగ 2000 చొప్పున డబ్బులు రైతులకు నేరుగా వారి ఖాతాల్లో జమ చేయబడుతున్నవి రామయంపేట మండల వ్యాప్తంగా 6,180 మంది రైతులకు పిఎం కిసాన్ సంబంధించినది అందుతుంది ఇందులో ప్రతి సంవత్సరం ఐదు శాతం రైతులను తనిఖీ నిర్వహించడం జరుగుతుంది ఇందులో భాగంగా 2022 బి23 సంవత్సరానికి గాను 245 మంది రైతులు, మరియు 2023బి24 సంవత్సరానికి గాను 256 మంది రైతులు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాల్సి ఉంటుంది ఇందుకుగాను రైతులు తమ ఆధార్ ఖాతా వివరాలను అందజేసి వ్యవసాయ విస్తీర్ణ అధికారి దగ్గర ఏర్పాటు చేసిన ప్రత్యేకమైన పిఎం కిసాన్ యాప్ నందు ఫోటో దిగాల్సి ఉంటుంది కావున వెంటనే సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారికి కలిసి ఈకేవైసీ చేయించుకోవాలని ఇన్చార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ్ నారాయణ తెలిపారు ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయం ఆవరణలో పలు రైతులకు సంబంధించిన రైతుల ఈకేవైసీ లో భాగంగా ఫోటో తీసే విధానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు సాయికృష్ణ శ్రీనివాస్ సందీప్ ప్రవీణ్ మరియు రైతులు పాల్గొన్నారు.

# జిన్నారంలో మాదక ద్రవ్యాల నిర్మూలన దినోత్సవ ర్యాలీ



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండల కేంద్రంలో మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఎస్సై నాగలక్ష్మి ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు భారీ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన వీధుల్లో నినాదాలు చేస్తూ విద్యార్థులు ర్యాలీ చేశారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ... మాదకద్రవ్యాలకు విద్యార్థులు యువత బానిస కావద్దని, బంగారు జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఇన్చార్జి ఎంఈఓ కుమారస్వామి, తాసిల్దార్ దేవదాస్, పోలీస్ శాఖ సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దు

## : పి. ప్రావీణ్య జిల్లా కలెక్టర్

## మత్తు పదార్థాలు నిరోధక ర్యాలీ ని ప్రారంభించిన కలెక్టర్, ఎస్పీ

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...విద్యార్థులుయువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ భవిష్యత్తును తీర్చి దిద్దుకోవాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. గురువారం సంగారెడ్డి కలెక్టరేట్ లో పోలీసు, శాఖల ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వినియోగం రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ర్యాలీని కలెక్టర్ ప్రావీణ్య, ఎస్పీ పరితోష్ పంకజ్ లు జెండా ఊపి ప్రారంభించారు . ఈ సందర్భంగా కలెక్టర్ ర్యాలీని నిర్దేశించి మాట్లాడారు . మత్తు పదార్థాలకు అలవాటు పడితే ఎన్నో రకాల సమస్యలు మాదకద్రవ్యాల వాడకం , అమ్మకాల వ్యాప్తిని నిరోధిం చేందుకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో






మాదకద్రవ్యాల వినియోగం రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు సామాజిక మాధ్యమాలతో పాటు అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. మత్తు పదార్థాల నిర్మూలన కోసం ప్రభుత్వం కూడా ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ అనేక చర్యలు చేపడుతోందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాల వాడకం, అమ్మకం పూర్తిగా లేకుండా చేయడం కోసం పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. చెడు వ్యసనాల బారిన పడి భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని ఈ సందర్భంగా విద్యార్థులకు యువతకు సూచించారు. అంతర్రాష్ట్ర సరిహద్దు ,కీలక ప్రాంతాలలో చెక్ పోస్టులను పటిష్టం చేస్తున్నట్లు నిఘా విభాగాన్ని అప్రమత్తం చేసి మాదకద్రవ్యాల రవాణా అమ్మకాలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ర్యాలీ కలెక్టరేట్ నుండి సంగారెడ్డి ఐ బి వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో లో అదుపు కలెక్టర్ చంద్రశేఖర్, అదనపు ఎస్పీ సంజీవ్ రావు, జిల్లా సంక్షేమ శాఖ అధికారులు లలిత కుమారి, డి ఇ ఓ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు ,వివిధ




# మీసేవ కేంద్రాల్లో రెవెన్యూ అధికారుల తనిఖీలు

**✦ రెండు ఆధార్ కేంద్రాలు సీజ్ చేసిన తాసిల్దార్ దేవదాస్ ✦ నేటి దినపత్రిక సూర్య కథనానికి స్పందన**



జిన్నారం మేజర్ న్యూస్:మార్కెట్లో జోరుగా మీసేవ పేరిట నకిలీ ఆన్లైన్ సెంటర్లు నకిలీ సర్టిఫికెట్లు" అనే శీర్షిక పై నేటి దినపత్రిక సూర్య లో ప్రచురితమైన కథనానికి రెవెన్యూ యంత్రాంగం స్పందించింది. ఈ వ్యవహారంపై బొల్లారం వాసులు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేసిన నేపథ్యాన్ని పురస్కరించుకొని ఈ మేరకు గురువారం మండలంలోని కాజీపల్లి, బొల్లారం మున్సిపల్ ప్రాంతాలలో అధికారుల బృందం పర్యటించి పలు మీసేవ, బొల్లారంలో మీసేవతో పాటు ఆధార్ కేంద్రాలను తనిఖీలు చేశారు. తాసిల్దార్ దేవదాస్ మీసేవ కేంద్రాలకు సంబంధించి రికార్డులను, చార్జి షీట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. కాజిపల్లికి అలర్ట్ అయినా ఆధార్ సెంటర్ బొల్లారంలో నిర్వహిస్తున్నట్లు తనికి ల్లో గుర్తించారు. మరో ఆధార్ కేంద్రాన్ని గుర్తించి రెండింటి నిర్వాహకులను హెచ్చరిస్తూ సీజ్ చేశారు. నిబంధనలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న రెండు ఆధార్ కేంద్రాలపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు పారదర్శకంగా సేవలందించాల్సిన మీసేవ కేంద్రాల నిర్వాహకులు, నక్లీ మీసేవ ఆన్లైన్ సెంటర్లు ప్రభుత్వ నిబంధనలు బేఖాతరు చేస్తూ అధిక వసూళ్లకు పాల్పడితే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఆన్లైన్ సెంటర్ల నిర్వాహకులు నకిలీ సర్టిఫికెట్లను తయారు చేస్తున్నట్లు అధికారుల బృందాలు తనిఖీల్లో గుర్తించారు. నకిలీలకు కారణమైన సదరు మీసేవ నిర్వాహకులు అధికారుల రాకతో కేంద్రానికి తాళం వేసి వెళ్లడం గమర్హం. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ మల్లికార్జున్, ఆర్ ఐ జయప్రకాష్ నారాయణ, జూనియర్ అసిస్టెంట్ ఉమామహేశ్వర్,కంప్యూటర్ ఆపరేటర్ మౌలాలి, మున్సిపల్ సిబ్బంది మహేందర్ , మీసేవ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.



# అర్ధ రాత్రుల్లో అక్రమ మట్టి తవ్వకాలు

**◆ అధికార పార్టీ నాయకుల అండదండలు ? ◆ నిబంధనలు పేదవాళ్ళకేనా పెద్దవాళ్లకు వర్తించవా.**
**◆ కోట్ల రూపాయల ప్రభుత్వ ఆదాయాన్ని గండి**





కొండాపూర్ మేజర్ న్యూస్ : మట్టి మాఫియా అడ్డూ అదుపూ లేకుండా కార్యకలాపాలు సాగిస్తోంది. మట్టి అక్రమ తవ్వకాలతో రూ.లక్షల్లో దండుకుంటున్నారు. కొండాపూర్ మండల కేంద్ర పరిదిలో పెద్ద చెరువులో నుండి గారకుర్తి నల్లచెరువు. అలియాబాద్ సంగమేశ్వరకుంట ల నుండి పెద్ద ఎత్తున నల్లమట్టి. మొరం పెద్ద పెద్ద ట్రిక్కార్ల ద్వారా జె సి బి ల సహాయంతో అక్రమంగా మట్టి దోపిడికి గురవుతుంది. ప్రజాస్వామ్యాన్ని,ప్రజల ఆస్తి కాపాడవలసినా ప్రభుత్వ ప్రజా ప్రతినిధుల అండదండలతో అక్రమ మట్టి వ్యాపారం అర్ధరాత్రుల్లో జోరుగా కొనసాగుతుంది. ఇటుక బట్టీలకు. పరిశ్రమలకు. వెంచర్లకు ట్రిప్పుకు 5000 నుండి 8000 వరకు అమ్ముకుంటున్నారు.

మాఫియా ఆగడాలకు అంతులేకుండా పోతోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎలాంటి అనుమతులు లేకపోయినా రూ.లక్షల విలువైన మట్టిని తరలిస్తున్నారు.

మట్టి అక్రమ తవ్వకాలు జరుగుతున్నా అధికారులు చర్యలు తీసుకోవాల ను కున్న. అధికార పార్టీ ప్రజా ప్రతినిధులకు భయపడి తీసుకోలేకపోతున్నారు అనే ఆరోపణలు కూడా వస్తున్నాయి. కొందరు మట్టి వ్యాపారులు అధికారులను, రాజకీయ నాయకులను ప్రసన్నం చేసుకుని తమకు ఎదురే లేదన్న ధోరణిలో తమ అక్రమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. మట్టి అక్రమ తవ్వకాల పై పత్రికల్లో కథనాలు వెలువడుతున్నా ఏ స్థాయిలోనూ పట్టించుకునే నాథుడే కరువయ్యారు. అక్రమ వ్యాపార సామ్రాజ్యాన్ని కొందరు వ్యాపారులు తమను ఎవరూ నియంత్రించలేరన్న ధీమాను ప్రదర్శిస్తున్నారు. మట్టి వ్యాపారం మూడు పువ్వులు.. ఆరు కాయలుగా సాగుతుండటంతో ఆ వ్యాపారం వైపు ఇటీవల చాలా మంది మక్కువ చూపుతున్నారు.

**నియంత్రణ లేని వాహనాల అతివేగం..** మట్టి అక్రమ రవాణా చేసే వాహనాల వేగానికి ఇతర వాహనదారులు ఆందోళనకు గురవుతున్నారు. ఎక్కువ ట్రిప్పులు పోయాలని అత్యుత్సాహంతో అత్యంత వేగంగా వాహనాలను నడుపుతున్నారు. ఈ క్రమంలో ప్రమాదాలు జరుగుతాయనే ఆరోపణలు, ఆందోళన వ్యక్తం అవుతున్నాయి. వారిపైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. వారిని పట్టించుకోకపోవడం వెనుక పలు అనుమనాలు వ్యక్తమవుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. మొత్తంగా ఇటు అధికారులు, అటు రాజకీయ నాయకుల అండదండల నేపథ్యంలో అక్రమ మట్టి వ్యాపారం భారీ స్థాయిలో కొనసాగుతోందిని ఆరోపణలు లేకపోలేదు.

ఇరిగేషన్. రెవెన్యూ. మైనింగ్ శాఖల అనుమతులు తీసుకోవాలని ఉన్న ఇలాంటి అనుమతులు లేకుండా ఇదేచ్ఛగా మట్టి వ్యాపారం కొనసాగుతుంది ఉన్నత అధికారులు తనిఖీనిర్వహించి అక్రమ మట్టి తవ్వకాలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## డ్రగ్స్ నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి - రామాయంపేట ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సృజన



రామాయంపేట మేజర్ న్యూస్ : డ్రగ్స్ నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రామాయంపేట ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సృజన పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మారకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి మాదకద్రవ్యాలపై (డ్రగ్స్) అవగాహన కల్పించేందుకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో డ్రగ్స్ అనేది ఒక పెద్ద సమస్యగా మారిందని, ముఖ్యంగా యువత ఈ వ్యసనానికి బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. వారిని సరైన మార్గంలో నడిపించడానికి, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలను ప్రజలకు తెలియజేయడానికి ఇలాంటి అవగాహన కార్యక్రమాలు చాలా అవసరమని తెలిపారు. మాదకద్రవ్యాల రహిత సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, యువతను రక్షించుకోవాలని ఆమె ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో విద్యార్థులు ఉత్సాహంగా ప్లకార్డులు పట్టుకొని, నినాదాలు చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులతో పాటు, అంగన్‌వాడీ టీచర్లు, ఎస్ పద్మ, పల్లె దేవలక్ష్మి, శోభారాణి, ఏం పద్మ, జమున, భాగ్యలక్ష్మి, ఓ పద్మ, ఈ రాధ, డి పద్మ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# "రేవంత్ తర్వాత నేనే సీఎం!"

## : జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు



సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్: తెలంగాణ రాజకీయాల్లో చురుగ్గా మాట్లాడే నేతల్లో ముందు వరుసలో ఉండే టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మరోసారి తనదైన శైలిలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి పదవిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన జగ్గారెడ్డి... "ఇంకా తొమ్మిది ఏళ్లలో నేనూ సీఎం కావడానికి ప్రయత్నిస్తాను" అని ఘాటుగా తెలిపారు. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డిపైన భరోసా వ్యక్తం చేసిన ఆయన... "ఈ మూడు సంవత్సరాలు రేవంత్ రెడ్డే ముఖ్యమంత్రిగా కొనసాగుతారు. తర్వాత వచ్చే ఐదేళ్లూ అదే ప్రయత్నంలో ఆయన ఉన్నారు. ఇక అంతకన్నా తర్వాత నాకు అవకాశం వస్తుందేమో చూస్తా. నేను సిద్ధంగా ఉంటా!" అంటూ రాజకీయ సన్నివేశాన్ని మరో కోణంలో నిలబెట్టారు.

**ప్రముఖుల వ్యాఖ్యలకు బాసట? లేక అంతరంగ ఆశయాల వెల్లడి?**

ఈ వ్యాఖ్యలు జగ్గారెడ్డి పొలిటికల్ ప్లాన్‌కు ఒక సంకేతమా? కాంగ్రెస్ వర్గాల్లో ఈ మాటలు చర్చనీయాంశంగా మారాయి. రేవంత్ పక్కనుండే నేతగా ఇప్పటి వరకు గట్టిగా నిలిచిన జగ్గారెడ్డి భవిష్యత్‌పై తానేనని చూపించాలనే సంకేతమా ఇది?

ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మరోసారి గెలవాలని, మళ్లీ పదవిని కొనసాగించాలని చూస్తోంది. అయితే వచ్చే దశల్లో నాయకత్వ మార్పు అవసరమయ్యే పరిస్థితుల్లో జగ్గారెడ్డి పేరు ముందుకు వస్తుందా? అన్నది ఆసక్తికరంగా మారింది.

**ఒకేసారి క్లారిటీ, కల**

"నాలుగేళ్ల తర్వాత నేను సీఎం అవ్వను. తొమ్మిదేళ్లలో అవ్వడానికి ట్రై చేస్తాను" అనే జగ్గారెడ్డి వ్యాఖ్య... రాజకీయ విశ్లేషకులకూ, కార్యకర్తలకూ చర్చకు దారితీస్తోంది. ఇది స్వప్నమా? రాజకీయ వ్యూహమా? కాలమే సమాధానం చెప్పాల్సి ఉంది.

# ప్రైవేట్ పాఠశాలల దోపిడీపై మౌనమేనా?

## : ఎంఈవోపై చర్యలు తీసుకోవాలని డిమాండ్



సంగారెడ్డి:మేజర్ న్యూస్ : ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మలచి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నా, సంబంధిత అధికారులు మూగవేషం వేసుకున్నారని ఉమ్మడి మెదక్ జిల్లా AIFDS (అఖిల భారత పాఠశాల అభివృద్ధి సంఘం) జిల్లా కార్యదర్శి కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం సంగారెడ్డిలో మీడియాతో మాట్లాడిన ఆయన, "ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు అనియంత్రితంగా ఫీజులు వసూలు చేస్తూ మధ్యతరగతి, పేద ప్రజలను శోషిస్తున్నాయి. అయితే దీనిపై చర్యలు తీసుకోవాల్సిన మండల విద్యాధికారి (ఎంఈవో) మాత్రం ప్రైవేటు సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారు," అని మండిపడ్డారు.

**ఫీజుల దోపిడీకి అడ్డుకట్ట వేయాలి**

అవినీతి ఒత్తిళ్లకు లోనై అధికారులే ఈ దోపిడికి తోడ్పాటుగా మారినట్టుందని ఆరోపించారు. వెంటనే చిత్తశుద్ధితో ప్రభుత్వ విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేశారు. ఫీజుల నియంత్రణ కోసం ఉన్న నిబంధనలను పాటించకపోతే ఉద్యమ బాట తప్పదని హెచ్చరించారు.

**విద్యని వ్యాపారంగా మారనివ్వం!**

"విద్యను అమ్ముకునే వ్యవస్థను చూస్తూ ఊరుకోం. విద్యా అధికారులే సహకరిస్తే నిబంధనలు అమలు అయ్యేవి ఎలా?" అంటూ కుమార్ ప్రశ్నించారు. విద్యార్థుల హక్కులను కాపాడేందుకు తాము విస్తృతంగా ప్రజల్లో అవగాహన కల్పించి పోరాటం చేస్తామని ప్రకటించారు.

# పేదల సొంతింటి కళ ను నెరవేరుస్తున్న ప్రభుత్వం

## కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సువాసిని రెడ్డి

నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్ : నిరుపేదల సొంతింటి కళను కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం చేస్తుందని నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డిలు అన్నారు. బుధవారం నర్సాపూర్ మండల పరిధిలోని చిన్నచింతకుంట, పెద్ద చింతకుంట, పెద్ద చింతకుంట తండాలో పర్యటించి ప్రభుత్వం నుంచి మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు వారు ముఖ్య అతిథులుగా హాజరై భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు తో పేద ప్రజల కళ్ళలో ఆనందం కనిపిస్తుందన్నారు . తమ ఇంటికి భూమి పూజ చేసేందుకు రావాలని నిరుపేద ప్రజలు తమను స్వచ్ఛందంగా ఆహ్వానిస్తున్నారని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ ఒక్క గ్రామానికి కూడా ఒక్క ఇల్లు మంజూరు చేసిన పాపాన లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విడతల వారీగా అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేందుకు కృషి చేస్తుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ



ఎంపీపీలు శ్రీనివాస్ గౌడ్, లలిత నర్సింగ్ నాయక్ , కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా, నాయకులు ఉదయ్ కుమార్, అశోక్, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్, శ్రావణ్ కుమార్, బిక్షపతి గౌడ్, నరసింహారెడ్డి, ప్రభాకర్ బాల్రాజ్, నాగేష్, సత్యనారాయణ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ పురపాలక సంఘం నూతన కమిషనర్ గా బి ,శ్రీ రామ్ చరణ్ రెడ్డి



నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్ : నర్సాపూర్ పురపాలక సంఘం నూతన కమిషనర్ గా శ్రీ బి, శ్రీరామ్ చరణ్ రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇక్కడ కమిషనర్ గా పనిచేసిన రామకృష్ణ రావు బదిలీపై హైదరాబాద్ వెళ్లడంతో ఆయన స్థానంలో హైదరాబాదులోని సెక్రెటరీయేట్ లో సెక్షన్ ఆఫీసర్ గా పనిచేసిన బి శ్రీరామ్ చరణ్ రెడ్డి పదోన్నతిపై నర్సాపూర్ కమిషనర్ గా వచ్చారు. ఈ సందర్భంగా నూతన కమిషనర్ బి శ్రీరామ్ చరణ్ రెడ్డిని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సిబ్బంది శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీ వి మధుసూదన్, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీ మహేష్ తదితరులు ఉన్నారు.

# ఖర్చు చేసిన నెలలోపు యూసీలు సమర్పించాలి: డీఈవో హెచ్చరిక

సంగారెడ్డి మేజర్ న్యూస్ : పాఠశాలల్లో ఖర్చు చేసిన నిధులకు సంబంధించి యూటిలైజేషన్ సర్టిఫికెట్లు (యూసీలు) ఖర్చు చేసిన నెలలోపే ఎంఈఓ కార్యాలయాలకు సమర్పించాలని జిల్లా విద్యాధికారి (డీఈవో) వెంకటేశ్వర్లు గారు గురువారం సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యూసీలు సమయానికి సమర్పించని పాఠశాలలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రధానోపాధ్యాయులపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాఠశాలలకు నిధుల విడుదల కేవలం యూసీల సమర్పణ ఆధారంగానే జరుగుతుందని స్పష్టం చేశారు. అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈ విషయాన్ని తప్పకుండా గమనించి, అవసరమైన పత్రాలు సమయానికి అందజేయాలని సూచించారు. పాఠశాల నిర్వహణ, విద్యా ప్రమాణాలు మెరుగుపడేందుకు అందరికీ సమష్టిగా బాధ్యతతో పని



చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

# రాధాక్రిష్ణ మోమోరియల్ పాఠశాలలో విద్యార్థులకు కంటి పరీక్షలు

## సద్వినియోగం చేసుకోవాలి కరస్పాండెంట్ పాండు

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ కేంద్రంలోని రాధాకృష్ణ మెమోరియల్ పాఠశాలలో గురువారం నాడు అడ్వాన్సఫోకస్ ఐ హాస్పిటల్ వారి సౌజన్యంతో డాక్టర్ అనుజ పాశం కంటి వైద్యురాలు రాధాకృష్ణ పాఠశాలలోని పిల్లలకు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. అందులో కొంతమందికి కంటి సైట్ ఉండడం మరియు ఒకరికి ఒక కన్ను అసలు సరిగా కనిపించకపోవడం గుర్తించినారు. కాబట్టి ఇలాంటి అవకాశాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని వారు కోరినారు. కావున శుక్రవారం శనివారం రెండు రోజులు కూడా ఎవరికైనా కంటిలో శుక్లాలు , చూపు సరిగా లేకపోవడం గాని ఉంటే రాధాకృష్ణ పాఠశాలకు వచ్చి కంటి పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు తెలుపడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పాండు , ప్రిన్సిపల్ వెంకటేశం మరియు అధ్యాపక



బృందం, టెంపుల్ చైర్మన్ సతీష్ మరియు నాయకులు ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ డీఈ పాల్గొనడం జరిగింది.

# నత్త నడకన సాగుతున్న సంగారెడ్డి బైపాస్ రోడ్డు విస్తరణ పనులు

## - తాత్కాలిక షాపులు తొలగించి పనులు వేగవంతం చేయాలి

సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి పట్టణంలో ట్రాఫిక్ ఒత్తిడి తగ్గించేందుకు చేపట్టిన బైపాస్ రోడ్డు విస్తరణ పనులు నత్త నడకన కొనసాగుతున్నాయి. నిత్యం వేల సంఖ్యలో వాహనాలు సంచరించే ఈ మార్గం విస్తృతంగా ఉండకపోవడంతో ప్రయాణికులు, స్థానికులు తీవ్ర అసౌకర్యాలను ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితిని గమనించిన రాష్ట్ర ప్రభుత్వం బైపాస్ రహదారి విస్తరణకు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించినప్పటికీ, కాంట్రాక్టర్ అలసత్వం, పనుల్లో నిర్లక్ష్యం వల్ల ప్రాజెక్టు ముందుకు సాగడంలో జాప్యం ఏర్పడుతోంది. ప్రజలు నిరాశ వ్యక్తం చేస్తూ, తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. కచ్చితంగా 80 ఫీట్ల వెడల్పుతో రహదారి నిర్మించాలని, పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తయ్యేలా చూడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అంతేగాక, రోడ్డు విస్తరణకు ఆటంకం



కలిగిస్తున్న తాత్కాలిక షాపులు, డబ్బాలను తక్షణమే తొలగించాలని, అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని హితవు పలుకుతున్నారు.

పట్టణ అభివృద్ధిలో కీలకమైన ఈ రహదారి విస్తరణ పనులు తక్షణమే వేగవంతం చేసి, ప్రజలకు గులాబీ రహదారిని అందించాలని అక్కడి కాలనీవాసులు కోరుతున్నారు.

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి : డాక్టర్ సలావుద్దీన్



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని డాక్టర్ సలావుద్దీన్ సూచించారు అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నేటి సమాజంలో యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకొని తల్లిదండ్రులకు దుఃఖని మిగిలిస్తున్నారని తెలిపారు మాదక ద్రవ్యాలు వినియోగం వలన కలిగే అనర్థాల గురించి వివరించారు ముఖ్యంగా విద్యార్థులు యువత వీటి బారిన పడకుండా మాదక ద్రవ్యాలు లేని సమాజాన్ని నిర్మించాలని యువతకు సూచించారు మల్ల ద్రవ్యాలు తల్లిదండ్రులను దుఃఖాన్ని మిగిలించకుండ చెడు వ్యసనాలు అయిన మత్తు పదార్థాలను,మద్యం లాంటి వాటిని దూరం ఉంచి కుటుంబాన్ని సంతోష పెట్టాలని యువతకు సూచించారు.ఎన్నో కలలు కానీ మి పై నమ్మకంతో ఒక్క పూట తిని ఒక పూట పస్తులుండి పిల్లల భవిష్యత్ అత్యున్నత స్థాయిలో ఉండేలాగా చూడలనే ఉద్దోషంతో వారి రక్తని కర్చి చదువుపించిన చదువుకు మంచి పేరుప్రతిష్టలను సంపాదించి పెట్టేలా కుటుంబాన్ని చూసుకోవాలని సూచించారు.మద్యాన్ని సేవించేవారు మద్యాన్ని సేవిస్తున్నా అనుకుంటే అది పొరపాటు మధ్యమే మిమ్మల్ని మీకు తెలియకుండా ఆరోగ్యం పాడు చేసే విధంగా మీకు సేవిస్తుందన్న విషయం మరచిపోవద్దు అని గుర్తుచేశారు. మత్తు పదార్థాలు డ్రక్స్ గంజాయి మత్తు పదార్థాలు అమ్మిన వ్యక్తులు పట్టుబడితే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు.

# సీఎం ఆర్ ఎఫ్ చెక్కు అందజేత

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని రాయిపల్లి గ్రామానికి చెందిన పట్లోళ్ల నాగరాజు లబ్ధిదారునికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద



మంజూరైన 60 వేల రూపాయలు చెక్కును లబ్ధిదారులనికి పంపిణీ చేశారు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారి ఆదేశాల మేరకు లబ్దిదారునికి సిఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం నాడు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్య మంత్రి సహాయ నిది నిరుపేదలకు ఓక వరం లాంటిదని తెలిపారు ఈ సదవకాశాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మరియు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి లబ్ధిదారుడు అయిన పట్లోళ్ల నాగరాజు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈయొక్క కార్యక్రమంలో శ్రీనివాస్ పటేల్, బొగ్గులంపల్లి ఎత్తిపోతల పథకం చైర్మన్ యాదుల్లా పటేల్, రవికుమార్ పటేల్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి...

పాపన్నపేట మేజర్ న్యూస్: యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లి తమ జీవితాలు నాశనం చేసుకోవద్దని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు.గురువారం



పాపన్నపేటలో మత్తుపదార్థాల నిర్మూలనపై జూనియర్ కళాశాల విద్యార్థులతో కళాశాల నుండి గ్రామంలోని ప్రధాన కూడలి వరకు నినాదాలతో ర్యాలీ నిర్వహించారు.స్థానిక వద్ద డ్రగ్స్ నిర్మూలనపై ప్రతిజ్ఞ చేశారు.అనంతరం ఎస్సై శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ...విద్యార్థులు చెడు వ్యవసనాల వైపు వెళ్లొద్దన్నారు.మంచి అలవాట్లతో జీవిత లక్ష్యాలను సాధించాలని సూచించారు.ఎక్కడైనా గంజాయి, డ్రగ్స్, తదితర మత్తు పదార్థాలు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. తహసిల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీవో విష్ణువర్ధన్, ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, తదితరులు పాల్గొన్నారు.

# నర్సుల తొలగింపు దుర్మార్గం ..

▶▶ క్లిష్ట సమయంలో సేవలందించిన నర్సుల పట్ల నిర్లక్ష్యం తగదు ▶▶ వెంటనే వారిని విధుల్లోకి తీసుకొని, క్రమబద్ధీకరించాలి

▶▶ ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ వైద్యశాఖలో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ నర్స్ ల తొలగింపు దుర్మార్గం అని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ మండిపడ్డారు. శాశ్వత ప్రాతిపదికన నర్సులను నియమించుకున్నామని, గత 10 సంవత్సరాలుగా వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవలందిస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ నర్స్ లను అన్యాయంగా తొలగించడంతో రాష్ట్ర వ్యాప్తంగా వారందరు రోడ్డున పడ్డారని, కుటుంబ పోషణ భారమై దుర్భరమైన జీవితాలు వెళ్లదీస్తున్నారని అయన ఆవేదన వ్యక్తం చేసారు. హైదరాబాద్, కోఠి, డిహెచ్ఎంఎస్ కార్యాలయంవద్ద గురువారం తొలగించిన కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ నర్స్ లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ ధర్నాకు ఆప్ తెలంగాణ రాష్ట్ర నాయకులూ బుర్ర రాము గౌడ్ నేతృత్వం వహించగా డాక్టర్ దిడ్డి సుధాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జండాలు, ప్లకార్డులు చేతబూని పెద్దఎత్తున నినాదాలు చేస్తూ డిహెచ్ఎంఎస్ కార్యాలయం వైపు దూసుకెళ్ళగా, పోలీసులు అడ్డుకోగా, ఆప్ శ్రేణులు పోలీసుల మధ్య తీవ్ర తోపులాట జరిగి ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఈ సందర్బంగా పోలీసులు ఆప్ కార్యకర్తలను, నర్సులను బలవంతంగా అరెస్ట్ చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. తొలుత డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ.. శిక్షణ పూర్తి చేసుకొని రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల్లో వందలాదిమంది కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ నర్స్ లుగా చాల సంవత్సరాలుగా పని చేస్తున్నారని అన్నారు. కోవిద్ -19 మహమ్మారి సమయంలో ప్రభుత్వ ఆసుపత్రులలో రోగి సంరక్షణలో ముందు వరుసలో ఉంటూ తగిన సేవలతో మహమ్మారిని ఆపడంలో వారు కీలక పాత్ర పోషించిన కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ నర్స్ లను విదుల్లోనుండి తొలగించి వారి పొట్టకొట్టడం అన్యాయం అని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ నర్స్ లు విధుల్లోకి తీసుకోవాలని లేదా ఎన్.హెచ్.ఏం నోటిఫికేషన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వీరందరికి మళ్ళీ ఉద్యోగావకాశాలు కల్పించాలని డాక్టర్ దిడ్డి సుధాకర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. బుర్ర రాము గౌడ్ మాట్లాడుతూ కరోనా సమయంలో సేవలందించిన కాంట్రాక్టు నర్సులు శిక్షణ పొంది, నైపుణ్యామా గలవారిని, వారిని ప్రభుత్వం అక్రమంగా తొలగించడం సిగ్గుచేటన్నారు. ఒక్క నిజామాబాద్ జిల్లాలోని 30 మందిపైగా నర్సులను తొలగించడంతో వారి బ్రతుకులు రోడ్డుపాలైయ్యాయని ఆవేదన వ్యక్తం చేసారు. తొలగించిన కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ నర్స్ లను వెంటనే విధుల్లోకి తీసుకోకుంటే వారి తరపున పోరాటాలను తీవ్రతరం చేస్తామని బుర్ర రాము గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ ధర్నాలో ఆప్ నేతలు మొహమ్మద్ మాజీద్, జావీద్ షరీఫ్, విజయ్ మల్లంగి, హేమ జిల్లోజు, సుధారాణి, రమ్య గౌడ్, దర్శనం రమేష్, సలా ఉద్దీన్, సమీర్, రాకేష్ రెడ్డి, ఇస్మాయిల్, అజీమ్ బైగ్, షాబాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గోల్కొండ కోటలో జరిగే బోనాల ఉత్సవంలో విద్యుత్ ఏర్పాట్లను పర్యవేక్షించిన డైరెక్టర్ (కమర్షియల్) చిలకమారి చక్రపాణి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః గోల్కొండ కోటలోని చారిత్రాత్మకమైన శ్రీ జగదాంబిక-మహంకాళి అమ్మవారి నెల రోజులపాటు కొనసాగే బోనాల ఉత్సవాలు గురువారం నుంచి గోల్కొండ కోటలో ప్రారంభం అవుతున్న నేపథ్యంలో బుధవారం విద్యుత్ శాఖ డైరెక్టర్ చిలకమారి చక్రపాణి ప్రత్యేకంగా గోల్కొండ కోటను సందర్శించి, అక్కడ తమ కిందిస్థాయి అధికార,సిబ్బంది చేపడుతున్న విద్యుత్ ఏర్పాట్లను పూర్తిగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా టిజిఎస్‌పిడిసిఎల్ సెంట్రల్ సర్కిల్ ఎస్.ఈ. వెంకన్న ప్రత్యేకంగా గోల్కొండ కోటలో బోనాల జాతర ఉత్సవంలో విద్యుత్ సరఫరాకు ఏమాత్రం అంతరాయం కలుగకుండా చేపడుతున్న ఏర్పాట్ల గురించి డైరెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో రేతిబౌలి డివిజనల్ ఇంజినీర్ టి. సుధీర్, గోల్కొండ డివిజన్ ఏ.డి.ఈ. మాధవ్‌రావు,గోల్కొండ విద్యుత్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజినీర్ శ్రీనివాస్,లంగర్‌హౌజ్ సెక్షన్ ఏ.ఈ. సాంబశివరావు,సి.బి.డి. అధికార సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు, ప్రయాణీకుల సౌకర్యార్థం

### 17 హెచ్ ఆర్టీసీ బస్‌ను అంతర్గత కాలనీలలో నడపాలి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి, మౌలాలి ప్రాంత ప్రజలకు,వివిధ పాఠశాలల విద్యార్థులకు అనువుగా ఉండే లా ప్రశాంత్ నగర్, ఉప్పరిగూడ, ఆర్టీసీ కాలనీల మీదుగా ఇసిఐఎల్ వరకూ ఆర్టీసీ బస్సులను నడ పాలని మల్కాజిగిరి మండల విద్యాశాఖ అధికారి సురేష్ కోరారు. గురువారం ఆయన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసి ఈ సమస్యను ఆయన దృష్టికి తీసు కుని వెళ్లారు. దీనికి వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, కుషాయిగూడ బస్ డిపో మేనేజర్ మహేశ్ కుమార్ కి రాసిన లేఖను మండల విద్యాశాఖ అధికారి సురేష్, మౌలాలి డివిజన్ బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆర్టీసీ డిపో మేనేజర్ కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మౌలాలి రైల్వే క్వార్టర్స్, ఉప్పరిగూడ, ఆర్టీసీ కాలనీ, షఫీనగర్ లలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల లు అధికంగా ఉన్నాయని, ఆయా పాఠశాల ల విద్యార్థులు, ప్రయాణికుల సౌకర్యార్థం 17 హెచ్ ఆర్టీసీ బస్ ను ఈ కాలనీల గుండా నడపాలని కోరారు. వినతిపత్రం సమర్పించి న వారిలో బిఆర్ఎస్ నాయకులు భాగ్యనంద్ రావు, మహ్మద్ ఉస్మాన్, ఆదినారాయణ, వంశీ ముదిరాజ్, బుద్ధి నర్సింగ్ రావు, మా రెడ్డి రాజశేఖర్ రెడ్డి, మారుతి ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## గణితంలో డాక్టర్ రామాంజనకు పిహెచ్‌డి



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాదు గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని రామాంజన కె. డాక్టరేట్ కు అర్హత సాధించారు. సాగే ఉపరితలాలపై పోరస్ మాధ్యమం ద్వారా కాసన్ ద్రవ ప్రవాహాలపై అయస్కాంత క్షేత్ర ప్రభావాలు అనే అంశంపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం పూర్వ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి.అరుణ గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ రామాంజన పరిశోధన సజాతీయ పోరస్ మీడియాలో పొందుపరిచిన స్ట్రెచింగ్ షీట్లపై కాసన్ ఫ్లూయిడ్ ప్రవాహాల ప్రవర్తనపై దృష్టి పెట్టిందని తెలిపారు. ఈ అధ్యయనం సోరెట్, డుఫోర్ ప్రభావాలు, ఉష్ణ వికిరణం, ఉష్ణ వనరులు, సింకులు, రసాయన ప్రతిచర్యలతో సహా వివిధ డైమెన్షన్ లెస్ పారామితులను నిశితంగా విశ్లేషించిందన్నారు. షూటింగ్ టెక్నిక్ తో కలిపి సారూప్య పరివర్తనలు, రంజ్-కుట్టా నాల్గవ-ఆర్డర్ పద్ధతిని ఉపయోగించి, ఆమె పని వేగం, ఉష్ణోగ్రత, ఏకాగ్రత ప్రొఫైళ్లపై భౌతిక పారామితుల ప్రభావంపై విలువైన ఫలితాలను అందించినట్టు వివరించారు.

డాక్టర్ రామాంజన సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు,సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. డాక్టర్ రామాంజన సాధించిన విజయం ఎంతో గర్వంగా ఉందని, విద్యా, పరిశోధన ప్రయత్నాల లో ఆమె నిరంతర విజయం సాధించాలని వారు అభిలషించినట్టు తెలిపారు.

## వ్యసనాలకు వ్యతిరేకంగా 'సైలెంట్ నో మోర్' ప్రచారం

### టెంపెస్ట్ అడ్వర్టైజింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రేఖ ఒస్వాల్



హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం సందర్బంగా 'సైలెంట్ నో మోర్' అనే అవగాహన ప్రచారాన్ని నగరంలో జన సంచారం ఎక్కువగా ఉండే పలు ప్రాంతాల్లో నిర్వహించినట్లు టెంపెస్ట్ అడ్వర్టైజింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రేఖ ఒస్వాల్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల బారిన పడినవారు తమ సమస్యలను బయటపెట్టి, సహాయం కోరి, కోలుకునే దిశగా మొదటి అడుగు వేయాలని ఈ కార్యక్రమం ప్రోత్సహిస్తుందని తెలిపారు. 'మంచి కోసం పిచ్చిగా పని చేయండి' అనే తమ కంపెనీ నినాదానికి కట్టుబడి, టెంపెస్ట్ అడ్వర్టైజింగ్ ఉద్యోగులు హైదరాబాద్ తో పాటు పుణె, బెంగళూరు, ముంబై నగరాల వీధుల్లో ప్లకార్డులు, బ్యానర్లు పట్టుకుని ప్రచారం చేశారు. డ్రగ్స్ సమస్యను గుర్తించి, దాని గురించి మాట్లాడి, మెరుగైన జీవితాన్ని ఎంచుకోవాలని ప్రజలను కోరారు. మనం మౌనం వీడినప్పుడే నిజమైన మార్పు ప్రారంభం అవుతుందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. మాదకద్రవ్య వ్యసనాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న వారికి సంపూర్ణ మద్దతు తెలిపారు.

# మహీంద్రా విశ్వవిద్యాలయం, ఇటాలియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కలినరీ ఆర్ట్స్ అండ్ హాస్పిటాలిటీ భాగస్వామ్యం



హైదరాబాద్, మేజర్ న్యూస్ : మహీంద్రా విశ్వవిద్యాలయానికి చెందిన స్కూల్ ఆఫ్ హెూటల్ మేనేజ్‌మెంట్, ఇటలీలోని ప్రముఖ ఇటాలియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కలినరీ ఆర్ట్స్ అండ్ హాస్పిటాలిటీకి చెందిన సీఏఎస్టీ అలిమెంటితో అవగాహన ఒప్పందం జరిగింది. ఈ భాగస్వామ్యంపై మహీంద్రా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ యాజులు మెదూరి, సీఏఎస్టీ అలిమెంటి సీఈఓ క్రిస్టియన్ కాంటలుప్పి సంతకాలు చేశారు. ఈ భాగస్వామ్యం ద్వారా స్కూల్ ఆఫ్ హెూటల్ మేనేజ్‌మెంట్, సీఏఎస్టీ సంయుక్తంగా ఇటాలియన్ గాస్ట్రోనమీ, ఇటాలియన్ పేస్ట్రీ ఆర్ట్స్ పై ప్రత్యేక మూడు నెలల షార్ట్ టర్మ్ కోర్సును అందించనున్నాయి. పాకశాస్త్రంపై ఆసక్తి, ప్రొఫెషనల్ గా ఎదగాలనుకునే వారికి ఈ కోర్సు ఉపయోగకరంగా ఉంటుంది. ఈ సందర్భంగా మహీంద్రా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ యాజులు మెదూరి మాట్లాడుతూ ఈ భాగస్వామ్యం ద్వారా విద్యార్థులకు అనుభవపూరిత అభ్యాసం, అంతర్జాతీయ పరిచయం, సాంస్కృతిక మార్పిడులతో కూడిన ఓ విశిష్టమైన శిక్షణ అందించాలన్న లక్ష్యంతో ఉన్నామన్నారు. ఆతిథ్య రంగంలో యువ పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి ఇది బలమైన పునాది అవుతుందన్నారు. ఈ సందర్భంగా మహీంద్రా విశ్వవిద్యాలయానికి చెందిన స్కూల్ ఆఫ్ హెూటల్ మేనేజ్‌మెంట్ డీన్ షెఫ్ కే తిరుజ్ఞాన సంబంధం మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలో ప్రామాణిక పాకశాస్త్ర విద్యను అందించాలన్న మా నిబద్ధతకు ఈ భాగస్వామ్యం నిదర్శనమన్నారు. పాకశాస్త్ర శిక్షణలో సీఏఎస్టీ ప్రమాణాలు, ఆతిథ్య రంగంలో తదుపరి తరం నిపుణులను తీర్చిదిద్దాలన్న లక్ష్యాన్ని బలపరుస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఏఎస్టీ అలిమెంటి సీఈఓ క్రిస్టియన్ కాంటలుప్పి మాట్లాడుతూ ఇటాలియన్ పాకశాస్త్ర నైపుణ్యాన్ని భారతీయులకు చేరవేయడానికి మహీంద్రా యూనివర్సిటీతో చేతులు కలపడం ఆనందంగా ఉందన్నారు. సాంకేతిక నైపుణ్యాలు, ప్రపంచ సాంస్కృతిక దృష్టితో నూతన తరం పాకశాస్త్ర నిపుణులను తీర్చిదిద్దాలన్నదే మా లక్ష్యమన్నారు. ఈ భాగస్వామ్యం కేవలం విద్యా సంస్థల మధ్య ఒప్పందం కాదన్నారు. అది పాకశాస్త్ర విద్యలో ఆవిష్కరణ, ఉత్సాహం, శ్రేష్ఠత కోసం ఒక నిబద్ధత అన్నారు. ఈ ఒప్పందం ద్వారా స్కూల్ ఆఫ్ హెూటల్ మేనేజ్‌మెంట్ అండర్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులు ఇటలీలోని సీఏఎస్టీ క్యాంపస్‌లో విద్యను అభ్యసించే అవకాశం పొందుతారు. ఈ కార్యక్రమంలో సీఏఎస్టీ అలిమెంటి అకడమిక్ మేనేజర్ అన్నా మారియా స్కాటెనా, అకడమిక్ బిజినెస్ గ్రోత్ కన్సల్టెంట్ సన్నీ మెనన్ పాల్గొన్నారు.

# అత్యంత నిరుపేదలను దృష్టిలో పెట్టుకుని ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది

- ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్
- దేవులపల్లి గ్రామ పరిసరాలను పరిశీలించి పరిసరాల పరిశుభ్రత ప్రజా ఆరోగ్య రక్షణ పై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం
- కౌడిపల్లి మండలంలో కలెక్టర్ సుడిగాలి పర్యటనలో అధికారులకు దిశా నిర్దేశం : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



కౌడిపల్లి మేజర్ న్యూస్: అత్యంత నిరుపేదలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. గురువారం నాడు కౌడిపల్లి మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. కౌడిపల్లి ఎంపీడీవో కార్యాలయంలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్ ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ చక్కగా నిర్మించారని, ఆ మోడల్ హౌస్ నీ లబ్ధిదారులు సందర్శించాలని, ఈ మోడల్ లోనే ఇంటి నిర్మాణం చేపట్టాలన్నారు. జిల్లావ్యాప్తంగా 9వేల ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని ఇప్పటివరకు 3500 లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం చేపట్టారన్నారు. 400-500 ఎస్ఎఫ్టీ మధ్యలోనే ఇండ్లు నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ పథకం అనేది అత్యంత నిరుపేదలకేనని గుర్తించాలన్నారు. మిగతా లబ్ధిదారులు త్వరితగతిన ముందుకు వచ్చి ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించాలన్నారు. ప్రభుత్వం అర్హులైన వారికే ఇందిరమ్మ ఇళ్లు కేటాయించిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ముందుగా మండలంలోని దేవులపల్లి గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులు పరిశీలించారు. దేవులపల్లి గ్రామ పరిసరాలను గురువారం కలెక్టర్ పరిశీలించడం జరిగింది. దేవునిపల్లి గ్రామంలో పర్యటించి పరిసరాల పరిశుభ్రత వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని దోమల నివారణకు తీసుకుంటున్న చర్యలు తీరును పరిశీలించి , కలెక్టర్ స్వయంగా నీరు నిల్వ ఉండే గోళాలు, పాత టైర్లు, పరిశీలించి నీటిని పారబోశారు. ఈ వర్షాకాలం నేపథ్యంలో దోమల వలన వ్యాపించే డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలను పకడ్బందీగా అమలు చేయాలనీ ఆదేశించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ప్రతి మంగళ, శుక్రవారాలలో డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రాంగా ఉంచుకోవాలని అన్నారు. రహదారులు,ఇంటి పరిసరాలలో వర్షపు నీరు నిలువకుండా వెంటవెంటనే తొలగించేలా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇంటిపరిసరాలలో కూలర్లు,నీటి తొట్టెలు, టైర్స్ వంటి వాటిలో



నీరు నిలువకుండా శుభ్రం చేసుకోవాలని అన్నారు.పరిసరాల పరిశుభ్రత, అంటూ వ్యాధుల నియంత్రణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించేలా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో జరుగుతున్న డ్రై డే కార్యక్రమాన్ని పంచాయతీ, వైద్య, మున్సిపల్ శాఖల అధికారులు పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి మండల ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపిఓ కలిముల్లా ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం : బొల్లారం సిఐ ఎం.రవీందర్ రెడ్డి

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో మాదక ద్రవ్యాల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సిఐ ఎం.రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పోలీస్ శాఖ తరఫున విద్యార్థులు ఉపాధ్యాయులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా సిఐ ఎం.రవీందర్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని సూచించారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలని పిలుపునిచ్చారు. అప్పుడే డ్రగ్స్ రహిత సమాజాన్ని స్థాపించవచ్చున్నారు. అనంతరం పోలీసులు ఉపాధ్యాయులతో కలిసి మాదకద్రవ్యాల దుష్పరిణామాలకు సంబంధించిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు.విద్యార్థులకు సీఐ నగదు బహుమానం ఉ





న్నత పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ చాటిన మొదటి ముగ్గురు విజేతలను అభినందిస్తూ సిఐ ఎం.రవీందర్ రెడ్డి నగదు బహుమతులను అందజేశారు.తెలుగు సబ్జెక్టులో పవన్, హిందీ సబ్జెక్టులో దిల్షాన్, ఆంగ్ల సబ్జెక్టులో కార్తీక్ లకు సీఐ స్వచ్ఛందంగా నగదు బహుమతులను అందించి ప్రోత్సహించారు. పాఠశాల ఉన్నతిలో సీఐ చూపుతున్న చొరవను ఉపాధ్యాయులు విద్యార్థులు కరతాల ధ్వనులతో అభినందించారు. కార్యక్రమంలో ఎస్ ఐ లు దశరథ్, కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ఆర్ఐ జయప్రకాశ్ నారాయణ, విద్యార్థులు, యూత్ కాంగ్రెస్ నాయకులు ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.




## బిజెపి శక్తి కేంద్ర ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం



కొల్చారం మేజర్ న్యూస్...... మెదక్ జిల్లా కొల్చారం మండలం గురువారం యెనగండ్ల గ్రామంలో శక్తి కేంద్ర ఇంచార్జ్ శివప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి రచ్చబండ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ గ్రామ పెద్దలతో మాట్లాడుతూ నరేంద్ర మోడీ చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలపై ఎల్ఈడి వీధి లైట్లు, స్మశాన వాటికలు, డంపింగ్ యాడ్ సీసీ రోడ్లు గ్రామాలలో స్వచ్ఛభారత్ ఉచిత రేషన్ బియ్యం ఇలా ఎన్నో కార్యక్రమాలు గత 11 సంవత్సరాలుగా నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం నిరుపేదల కోసం అనేక పథకాలు తీసుకురావడం జరిగింది అని గ్రామ ప్రజలకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల బిజెపి అధ్యక్షుడు ఘనపూర్ హరీష్ బిజెపి మండల ఉపాధ్యక్షులు వెంకట్ యాదవ్ బిజెపి మండల కార్యదర్శి నాగరాజు ,మాజీ ఉపాధ్యక్షులు పుట్టి ప్రకాష్ మండల సీనియర్ నాయకులు నగేష్ గౌడ్ గారు మల్లేష్ యాదవ్, ఒగ్గు మహేష్ యాదవ్ , కొరబోయిన బోయిన సత్యనారాయణ ముదిరాజ్, ఎనగండ్ల బూత్ అధ్యక్షులు మంగలి లింగం నాయి, విట్టల్, గురుకుల భాగయ్య ,దేశ బోయిన దాస్, చాకలి మల్లేష్ హనుమంతు గ్రామ పెద్దలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్ర రాయిపై వ్యాపారస్థులు కన్ను

**-చూసీచూడనట్లు అధికారులు పరిమితికి మించి ఎర్రరాయి ధర పెంపు**



జహీరాబాద్ మేజర్ న్యూస్ :ఇందిరమ్మ ఇళ్లు కట్టఎర్రరాయి కొనబోతే చెమటలు పట్టిస్తున్నారని, జహీరాబాద్ కు చెందిన ఎర్రరాయి వ్యాపారులు ధరల నియంత్రణలో జహీరాబాద్ డివిజన్ అధికారులు నిర్లక్షం వహిస్తున్నారని పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు ఎం సురేష్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జహీరాబాద్ ప్రాంతంలో ఏ భవంతులు నిర్మించాలన్న ఇక్కడ ఎర్రరాయే ప్రసిద్ధి. ఏ గోడ కట్టాలన్న, ఏ నిర్మాణం చేపట్టాలన్న ఎర్ర రాయితోనే నిర్మిస్తారు. ఈ అవకాశం చేసుకొని కొందరు అధిక రేట్లకు అమ్ముకొని ప్రజల్ని నిలువు దోపిడికి గురి చేస్తున్నారని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రస్తుతం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టిందని ఇందుకు సంబంధించిన జహీరాబాద్ ప్రాంత గ్రామాల పేదలంతా ఎర్ర రాయితోనే ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నారని పేర్కొన్నారు. ఇదిలాంటే ఎర్ర రాయి వ్యాపారులు ఒక్క రాయి ధర రూ. 15ల నుండి రూ. 25లు పెంచి, ఎర్రరాయి కూడా వ్యాపారులు ప్రభుత్వ భూముల నుండే సేకరిస్తున్నారని, విచ్చలవిడి ధరలకు పేదలకు పట్టి పీడిస్తున్నారన్నారు. ఇందిరమ్మ ఇళ్లు కు కూడా మొదట లబ్ధిదారులు డబ్బులు పెట్టుకోవాల్సిన తర్వాత విడతల వారిగా విడుదల అయ్యేలా ఉన్నది కాబట్టి ప్రజలకు ఎర్ర రాయి ధర పెరగడంతో సామాన్యులకు భారం పడుతుందని, కాబట్టి జహీరాబాద్ డివిజన్ ఆర్డీవో, ఎంఆర్ఓ లు, రోడ్డు రవాణా అధికారులు తక్షణం ఈ విషయంలో చొరవతీసుకుని, ఎర్రరాయి వ్యాపారులతో చర్చించి ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారులకు ఆర్థిక భారం లేకుండా చూడాలని, లేని పక్షంలో ఆందోళన చేపడతామన్నారు.

## మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

## మునిపల్లి ఎస్ఐ రాజేష్ నాయక్



మునిపల్లి మేజర్ న్యూస్ :, విద్యార్థులు యువకులు మత్తు పదార్థాలకు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని మునిపల్లి ఎస్ఐ రాజేష్ నాయక్ అన్నారు. గురువారం నాడు మండల కేంద్రమైన మునిపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులకు యాంటి డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజేష్ నాయక్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దన్నారు. మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. విద్యార్థులు చదువుతో పాటు మంచి అలవాట్లు, మంచి మార్గం ఎంచుకుని భవిష్యత్ లో ఉన్నత స్థాయికి ఎదిగేలా కష్టపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.